1064 Vol. XXI] July 1923 [No. 3

Society for the
Prevention of Cruelty
to Animals, Madras

ENGLISH & TELUGU

# TIT-BITS OF ANIMAL LIFE

జంతు వర్తమాన సారము.

*Copies can be had on application to the Honorary Secretary, S.P.C.A., Vepery, Madras.*

Annual Subscription, Half a Rupee, payable in advance.



EDITED BY
**RAI SAHEB G. VENKATARANGA RAO, M.A.,**
*Member of the S.P.C.A.*

చెన్నపురి: జీ. హిం. ని. సంఘపు మెంబరైన
రాయ్‌సాహేబు జీ. వెంకటరంగరావు, ఎం.ఏ., గారివలన రచియింపబడెను.

PUBLISHED QUARTERLY.

17 AUG 1923

Band will also encourage its members to avoid unkindness to one another and to all persons.

In order that the interest aroused may be sustained it would be necessary to keep in touch with this Society, so that valuable assistance and suggestions may be given from time to time when required.

In conclusion, this Society earnestly appeals to all the Principals, Head Masters, Superintendents of all Schools, including Sunday Schools, in the interests of the sacred duty of the promotion of humane and just treatment of animals, to take up this opportunity to train up the young in the path of kindness and mercy.

During the past few years, humanitarians in the United States of America have set apart a week in the month of May when humane literature has been distributed and humane propaganda carried on, under the name of 'Be Kind to Animals Week.' The clergymen made special mention of humaneness to animals in the sermons, during the Sunday after this week, and hence the Sunday has been called 'Humane Sunday.'

A similar movement for a 'Mercy Sunday' was started in Calcutta in 1913 and since then several churches in Calcutta and Bengal have devoted day for the purpose indicated and efforts are being made to make the movement general throughout India, Burma and Ceylon.

The Society is addressing also the Chaplains of this Presidency to set apart a Sunday in their churches to help the cause of humaneness to the lower creation in the hope that a few words from their pulpits on the subject of kindness to dumb animals would do much in support of the crusade against cruelty.

Pamphlets as to the lessons to be taught will be issued just previous to the period allotted for the observance of the animal week.

The Society hopes that the Heads of the Institutions will second the Society's efforts in this direction and thus make the movement a success.

## The Milk and Cattle Problem

The following appeal has been issued by the Marwari Association of Calcutta to District Boards, Municipalities, Rajas, Maharajas, Zemindars and Members of Legislatures throughout the country on the subject of the provision of pasture land for cattle and we heartily commend it to our readers:—

197600
600 008

SIR,

In view of the grave economic situation which has been created by the gradual but steady decline and deterioration of the cattle stock of the country, I am desired by the Marwari Association to address this appeal to you on the urgency of providing pasture land for the grazing of our draught and dairy cattle.

The villages in the interior where the nation lives furnish unmistakable proof of the awful decline and deterioration that have taken place in the number and quality of our cows, bulls and bullocks. In most of the rural homes, cows, bulls or bullocks are now conspicuous by their absence, the few that can be seen in others are mostly famished animals with visible ribs which can hardly be expected to be either good milkers or good plough cattle, and milk and milk products are scarcely available and extremely dear in consequence. But it is a matter of common knowledge that only a few decades back, cows, bulls and bullocks formed part of the possessions of almost every house-holder, many people used to keep large herds and milk and milk products were to be had in plenty and at a cheap price.

As a result of this decline, the number of cattle per hundred of population now comes to 59, while it is 74 in Denmark, 79 in the United States of America, 80 in Canada, 120 in Cape Colony, 150 in New Zealand and 259 in Australia. The proportion is still higher in some other countries. If it is remembered in this connection that all the above countries are industrially far more advanced and economically far more prosperous than India and their people are not dependent mainly upon agriculture for their livelihood or upon milk and milk products for their nourishment like the people of India, it will be clear that the proportion of cattle per 100 of population is far too low in India.

In fact, the number of cattle now available in the country is inadequate for its needs. According to the official records, the area of arable land in British India is 228 million acres, but the number of plough cattle is only 49 millions. Leaving aside 25 per cent of this number as sick, old and infirm and 25 per cent. for other works, 24½ millions only are available for purposes of cultivation. It means that a pair of cattle which, as every one knows, cannot properly till more than 5 acres of land in a season, has to till 19 acres, in other words, has to do the work of 4 pairs. It also means that India has only one-fourth the number of cattle required for the cultivation of its arable land. No wonder that cultivation in the country has become extremely inefficient and the rate of outturn of even the staple crops, such as wheat and rice, extremly poor compared to that of other countries. While the outturn of wheat is only 11·5 bushels per acre in India, it is 32 in Japan, 33 in Denmark, 30 in Great Britain and 32·5 in Switzerland. As regards rice, while India produces 35 bushels to the acre, Spain turns out 101 bushels. No wonder that although India requires about 9 crores tons of food grains for the consumption of her people every year, she is unable to produce much more than half that quantity and crores of people have to drag on a miserable existence, living on one meal a day or on semi-liquid food like rice water from year's end to year's end and many have to starve.



More deplorable is the condition in regard to our stock of milch cattle. The country does not possess more than one-eighth the number required to supply the people with a fair quantity of milk. There are said to be 50 millions of milch cattle in the country but ill-fed and famished as they are, they have mostly lost their characteristics as good milkers. How greatly our milch cattle have deteriorated in quality will be evident from the fact that while only a quarter of a century back, the daily average yield of milk per head of cattle was 5 seers, it is 1 seer now. But where is the wonder? Can we expect milk from mere bags of bones? In England and Denmark the average yield of milk per day per head of cattle is 20 lbs. Could deterioration of Indian cattle go further? But this is not all. According to official publications, some of the finest breeds are in danger of total extinction. Where is the wonder that milk and milk products have become extremely scarce and dear, the rich man's luxury, beyond the reach of the middle and the poorer classes? While the price of food grains has risen 5 to 7 times during the last 60 years, that of milk has risen more than 40 times and even at such high price pure milk is not available.

The above figures reveal a terrible state of things from the point of view of the country's economic future and the health of the people and necessitate serious reflection.

Having regard to the fact that the cattle problem of the country is inseparably linked up with its health and bread problem, it is not a moment too soon now to find out the causes and to take necessary steps to remove them. One of the main causes which have contributed to bring about this serious decline and deterioration of India's cattle stock is the utter inadequacy of grazing grounds which, according to expert opinion, tells severely upon their health and is the most important circumstance adverse to cattle breeding. What generally happens is that the owners who are mostly poor and cannot afford the expenses of sufficiently feeding their cattle at home, are compelled to sell them at a young age as they become too weak and emaciated to be of any service. None but butchers care to buy such cattle and so, after serving their masters, ill-fed and ill-nourished, throughout the few years of their life, these most useful domestic animals ultimately but prematurely go to the butchers' knife. Statistics show that about 10 millions of cattle are slaughtered every year in India. Who knows how many millions more find relief in death otherwise?

From official publications it appears that gradual encroachment on grazing lands both by the State and the people has led to the present awful want of pasture land and, as in other respects so in this, the condition in India is now the worst of all countries in the world. The area of land available per head of cattle for grazing is only ·17 acre in Bengal and a little more in other parts of India, while it is 1·6 acres in the United States of America, 1·35 acres in New Zealand and 1·44 acres in Germany, though the price of land in those countries is far higher than in India. Cultivation of fodder crops is also very scanty, being only a little over 1 per cent of the cropped area while in America it is 3·5 per cent. The prevalence of infectious diseases like rinderpest which carries off a large number

of cattle every year is said to be due to no small extent to this cause.

The foregoing paragraphs show unmistakably that the miserable condition of the cattle stock of the country, their awful decline in number and deterioration in quality, is due chiefly to neglect on the part of the Government and the people. It is very much to be regretted that in a country where, in the olden days, the laying aside of a tenth part of every village for pasturage was the law, where the keeping and rearing of the cow was regarded as an act of merit and entitled the owners to titles of distinction, the people should forget themselves so far as to neglect the cow, the bull and the bullock. But the result of this neglect has been terrible. The inefficiency of cultivation, poor outturn of crops, scarcity and unparalleled rise in the price of milk and milk products which constitute the chief nourishment of the people, insufficient supply and dearness of food and the consequent deterioration of the physical stamina of the people which makes them subject to frequent attacks of all sorts of diseases, heavy mortality among women of the child-bearing age and among infants for want of nutrition and the gradual but steady advent of wasting diseases like tuberculosis are all attributable, in a large measure, to the depletion and deterioration of the cattle stock. To continue to neglect these animals is to invite irretrievable economic disaster to the country.

It is therefore high time that Government were approached for legislation on the subject authorising the District Boards and Municipalities to spend some portion of their income to acquire land for the free grazing of cattle till sufficient land has become available for the purpose in their jurisdiction, permitting free grazing in specified areas of Government forests and on the sides of public roads and providing for pasture land in Government Khas Mahals. My Association feel that while pressing the need of such a law on the attention of Government, if the Maharajas, Rajas, Nawabs and other big landlords, members of legislatures and the self-governing institutions of the country, such as the District Boards and Municipalities, will strive heart and soul and with a harmonious singleness of purpose to do what can be done independently of Government aid, it is yet possible to minimise the difficulties of the situation and to avert that otherwise inevitable disaster, at least to a large extent. All that is needed is to prevent encroachment upon pasture lands and where there is no land set apart as such, to see that all the available land is not brought under the plough every year, but that some portion is left uncultivated for two or three years at a stretch to be utilised for cattle grazing. When in due course that area is taken up for cultivation, an equal portion may be similarly left out elsewhere. While removing the want of pasture land, it will also increase the fertility of the land to the great benefit of the cultivators themselves. The fact cannot be ignored that by bringing every inch of available land under the plough every year and by depriving the household cattle of their grazing, more harm than good is done to the country.

It is therefore the earnest hope of my Association that in the best interests of the motherland you will do all that lies in your power to see that the existing inadequacy of pasturage is removed.

DEBI PRASAD KHAITAN,
*Honorary Secretary,*
*Marwari Association, Calcutta.*

## పశువులు.

(ఆంధ్రపత్రిక.)

మన హిందూదేశమున పరిశ్రమలు లేవు. వ్యవసాయము ముఖ్యవృత్తి. దేశమున బనులలో ముప్పాతిక మువ్వీసము వ్యవసాయముపై నాధారపడియున్నారు. కృషీవలుడు లేనియెడల మన దేశముండజాలదు. అట్టి వ్యవసాయము పూర్వము అత్యుచ్చదశయందుండెడిది. పూర్వము వ్యవసాయము చెఱువులపై నాధారపడియుండినను సరాసరిని పదునైదణాల పంట పండుచుండెడిదట. కాని యిప్పుడా దశ దాటిపోయినది. వ్యవసాయ మడుగంటినది. హిందూదేశపు టార్థికదశ హీనమగుచున్నది. దీనికి కారణముల నరయుదము.



వ్యవసాయమునకు ముఖ్యాధారమెద్ది? దేని మలమూత్రములు ఎరువుగ నుపయోగపడి భూమిని పండించుటకు సహకారము లగుచున్నవో, దేని సహాయమువలన కృషీవలుడు చేనునుదున్ని చేనునందు సస్యములను సాగుచేయగలుగుచున్నాడో, దేని సహాయమువలన దొడ్డిలోని ఎరువును చేనులోనికి తెచ్చుచున్నాడో, దేని సహాయమునలన గింజలను పైరునుండి తీయుచున్నాడో ఆ పశువు వ్యవసాయమునకు మూలాధారము. వ్యవసాయమునకు పశువులు చేయుపని అందఱకును తెలిసినదే. దానినిగూర్చి వ్రాయవలయునను కొనినచో గ్రంథములను వ్రాయవలెనుగాని యీ చిన్న వ్యాసము చాలదు. కాని వ్యవసాయమునకు ముఖ్యాధారమగు పశువు లిప్పుడధికముగా క్షీణించుచున్నవి. అందుచే వ్యవసాయ మడుగంటినది. పశువులు క్షీణించుచున్నవనుట నిర్వివాదాంశము. ఎచ్చట చూచినను పశువులు బలముగాలేకుండ రోగములచే బాధపడుటను చూచుచున్నాము. ఇదియొక నిదర్శనము. రెండవది—పశువులధర పెరుగుట. ఈమధ్య నేమొకదినమున గోదావరిని కార్యాంతరములచే దాటుచుంటిమి. అప్పుడు ద్రాక్షారాము సంతనుండి తోలుకొనివచ్చుచున్న యెద్దులజత నొకదానిని చూచినాము. అవి గోదావరి నీదునప్పటికే అలసిపోయినవి. వాని ధర (ఆశ్చర్యము) ఐదునందల రూప్యములట. నూఱు, నూటయేబది రూప్యములకైన మంచి యెడ్లు ఈ దినములలో వచ్చుటలేదు. పశువులు మిగుల క్షీణించుటచే పశువుల ధర పెరిగినది. కొందఱు హిందూదేశము ధనవంతమగుచున్నది గాన పశువుల ధర పెరిగినది అని అనుచున్నారు. ఇది సరియైన మాటగాదు. అందుచే దేశము దరిద్రమగుచున్నది గాని ధనవంతమగుటలేదు. దరిద్రమగుచున్నను ధర పెరుగుటచే పశువులు అధిక సంఖ్యలుగా క్షీణించుచున్నవని ఘంటాపథముగా చెప్పగలము.

గృహపోషణమునకు ముఖ్యముగా కావలసినవి పాలు మజ్జిగలు. పాలు చంటిపిల్లలకును, మజ్జిగ పెద్దవారలకును మిగుల నావశ్యకము. ఆవును, ఆనకాయయును ఉండెనేని హిందువు సుఖముగా కాలక్షేపము చేయగలడు. పాలు మజ్జిగలు సమృద్ధిగ నుండెనేని మన హిందూదేశమున నిన్ని యుడుకురోగములు బయలుదేరునా? పాలు మజ్జిగలు కొనుచు కాలము వెళ్లబుచ్చువారి గృహము వెలవెలబోవుటయు పాడియున్నవారి గృహములు కలకలలాడుటయు మనము చూచుచున్నాము. కాన భారతీయులకు పాలు మజ్జిగలు ముఖ్యము. పశువులు క్షీణించుచున్నవి. అందుచే పాలు మజ్జిగలు తక్కువయినవి. అందులకే పదునాఱేండ్లకు శుక్లనష్టములచే, మెదడునందుడుకు బయలుదేరుటవల్ల తలపోటులవలన బాధపడు యువకులను గాంచుచున్నాము. సమృద్ధిగ పాలు మజ్జిగలున్న యిండ్లలో (చెడుసహవాసములవల్ల కాక) శుక్లనష్టములచేత తలపోటువల్ల బాధపడు యువకు లుండజాలరు. మనల నీ దుస్థితికి తెచ్చినదేది? పాలు మజ్జిగలు లేకపోవుటయే. పాడిపశువులు బొత్తిగ క్షీణించుటయే ముఖ్యకారణము.

పాడిపశువులును వ్యవసాయపు పశువులును క్షీణించుటకుగల కారణములను మాచేతనైనంతవరకు తెలుపుచున్నాము. వానియందున్న నిజము నారసి పశువులను వృద్ధిచేయుటకు తగు పనులను వ్యవసాయదారులు చేసికొని భారతదేశపు టార్థికదశను వృద్ధిచేసి ఏ విధములైన రుగ్ణతలచే బాధపడక ఐకమత్యముగలిగి భారతదేశముయొక్క అభివృద్ధికి పాటుపడుదురుగాక.

పూర్వము పశుపోషణార్థము కొన్ని బీళ్లను వ్యవసాయదారులు వినియోగించెడివారు. ఇపుడున్ననో ధనాభావముచే భూమినంతయును సాగుచేయుచున్నారు. కాన పశువులు క్షీణించుచున్నవి. కాబట్టి యిప్పుడుకూడ కొన్ని చేలను బీళ్లక్రింద పశుపోషణార్థమై వినియోగింపవలెను. అంత భూమియు సాగుచేయునప్పుడే యింత కరువుగా నుండినయెడల కొన్ని భూములను బీళ్లక్రిందనుంచిన ఇంతకంటె నెక్కువ కరువుగా నుండునేమోయని చదువరులు సందేహింప నక్కరలేదు. ఒక కాపువానికి 5 ఎకరముల భూమి యున్నదనుకొందము. అతడు పశుపోషణార్థమై వినియోగించెననుకొందము. అందుచే అతని యాదాయములో ముప్పది రూపాయలు తగ్గుననుకొందము. కాని యెద్లు మిగుల బలిష్ఠముగా నుండునుగాన యవి చేనును బాగుగ దున్నుచేయును. పాడిపశువులు మిగుల బలిష్ఠముగనుండెనేని పాడి మిగుల సమృద్ధముగానుండును. అందుచే రోగములు మిగుల తక్కువగనుండును. చేను బాగుగ పండును. కాన కృషీవలుడా ముప్పది రూప్యములనేగాని మఱి పదిరూప్యములను లాభము పొందునని ఘంటాపథముగ చెప్పగలము. ఇది కృషీవలుల కందఱకును బాగుగ ననుభవనీయమైన విషయమేయైనను దీనికి తగిన శ్రద్ధ తీసికొనుటలేదు. కాన పశువుల పోషణార్థమై కొన్ని చేలను బీళ్లక్రిందనుంచి భారతీయులు తమ ఆర్థికదశను ఆరోగ్యమును వృద్ధిచేసుకొనుదురని నమ్ముచున్నాము.

పశువులకు సహజమైన ఆహారము పచ్చిగడ్డి. ఇందుకొఱకై బీళ్లను వినియోగింపవలెనని చెప్పియున్నాము. కాని యిప్పుడు వ్యవసాయదార్లు ఊడుపుచేలగట్లను మాత్రమే పశు[illegible] వినియోగించుచున్నారు. అందున్న పచ్చిగడ్డి పశువులమేతకై చాలకపోవుటచే ఉలవలు, చిట్టుమొదలగు కృత్రిమాహారములను కల్పించుచున్నారు. కాన వానికికూడ రోగము లధికమగుచుండును. ఈ కృత్రిమాహారములను తినుటచే పశువులు బలములేక రోగముచే బాధపడుచు క్షీణించుచున్నవి. కొన్ని చేలను పశువుల పోషణార్థమై వినియోగించి వానికి సహజమైన ఆహారమునిచ్చుటకు ప్రయత్నించి కృత్రిమాహారమును వ్యవసాయదారులు విరమింతురని నమ్ముచున్నాము. చేలలో కొన్నిటిని పశుపోషణార్థమై వినియోగించి దేశాభ్యుదయమునకు పాటుపడుదురుగాక!

జీవజంతువులు క్షీణించుట కనేక కారణములుండును. ఆహారములేక మడియుచుండును. రుగ్ణతచే చనిపోవుచుండును. ప్రజలలో చాలమంది రోగములచే బాధపడుచుందురుగాన వైద్యాగారములు చాల గలవు. మనుజుని సంసర్గముచే కాబోలు పశువులకిప్పుడు రోగము లెక్కువగుచున్నవి. వానికికూడ వైద్యాగారము లుండవలెను. ఇప్పుడిప్పుడు దొరతనమువారు కొన్ని పశుచికిత్సాలయములను స్థాపించుచున్నారు. అవి మిగుల తక్కువగను, దూరదూరముగను నున్నవి. అందుచే నవియంత యుపయోగకారులగుటలేదు. రోగిని దూరము తీసికొనివెళ్లుట మిగుల కష్టము. అట్టితఱి రోగముచే బాధపడుచున్న జంతువును తీసికొనివెళ్లుట మిగుల కష్టముగదా! కాన దొరతనమువారి చికిత్సాగారము లంతగా నుపయోగకారులగుటలేదు, కృషీవలు లందఱును ఎక్కువ పశుచికిత్సాలయములను స్థాపించి, పశురక్షణను వృద్ధిచేసి, భారతీయుల ఆర్థికదశను, ఆరోగ్యమును వృద్ధిగావించుటకు ప్రయత్నింతురుగాక.



యజ్ఞములందు తప్ప వేదకాలములందు మాంసభక్షణ పూర్తిగ నిషేధింపబడినది. అప్పటినుండియు హిందువులకు నదియొక ఆచారమాయెను. బౌద్ధులేమాత్రమైన జీవహింస నొప్పుకొనరు. అట్టితఱి మిగుల నుపకారియైన పశువులను చంపుట తగనిపని. మహమ్మదీయులు కొన్ని పండుగదినములలో తప్ప పశువధచేయుట వాడుకలేదు. ఖురానునందు పండుగదినమున పశువులు గుఱ్ఱములు మొదలగు పవిత్రమైన జంతువులను చంపవలెనని యున్నదని చెప్పెదరు. ఇపుడో మాంసాహారమునకై పశువులను చంపుట వృద్ధిచెందినది. అందుచే నిప్పుడు పశువులు మిగుల క్షీణించుచున్నవి. దీనిలో నింకొక చిత్రవిషయము గలదు. కొంద ఱాంగ్లేయులకు చూలుతోనున్న పశుమాంస మిష్టము. అందుచే నొక తరముకూడ నిర్మూలమగుచున్నది. పశు క్షీణతకు ముఖ్యమైన కారణమగు నిట్టి క్రూరపు టలవాటులను నిర్మూలము చేయుటకు సత్వరముగ యత్నములను సేయుడు. పాడిపంటలనిచ్చు గోవును మాంసాశనమునకై చంపుట సర్వమునిచ్చు కల్పతరువును బొగ్గులకొఱకు చంపినట్లుండును. కాన తగు యత్నములను సత్వరముగ గావింపుడు.

ఇదివఱలో నొకరెవరైన దొంగిలించిరేని దానిని నలుగురిచే వెదకించి తెచ్చుటకు తగిన యవకాశములుండెడివి. కాని అవి యిప్పుడు లేవు. ఎందుకన? తస్కరులు కొందఱు పశువులను దొంగిలించి, తమ్ము పట్టుకొనెదరను భయముచే కసాయిదుకాణదారుల కమ్ముచుండెడివారు. వారు తక్షణమే వానిని యమపురికంపుచున్నారు. అందువలన దొంగిలింపబడిన పశువులను పట్టుకొనుటకు తగిన అవకాశములు లేవు. కసాయిదుకాణములను ఎత్తివేయుటకు తగిన యేర్పాటులను భారతీయులందఱును చేసి పశువులను బలవన్మరణమునుండి తప్పించి యభివృద్ధిపొందుదురుగాక!

మన హిందూదేశమునందు తోళ్లవర్తకము అభివృద్ధికాంచినది. విదేశీయులు మన దేశములో కొందఱు ఏజంట్ల నేర్పరచి తోళ్లను కొనుటకు నియమించిరి. ధనాసక్తిచే కొందఱు మాదిగలు రహస్యముగ మందును పశువులకు పెట్టి చంపుదురు. ఆ చచ్చిన పశువును దాని యజమానులు హిందూదేశపు టాచారమును బట్టి మాదిగలకు నిచ్చివైతురు. అప్పుడా తోళ్లను మాదిగలుతీసి ఏజెంట్లకు నమ్ముదురు. ఏజెంట్లు కొద్ది లాభముతో విదేశవర్తకులకు నిత్తురు. ఆ వర్తకులు తోళ్లను విదేశముల కెగుమతి చేయుదురు. ఒక పాడిపశువుండెనేని కృషీవలుడు? దీనివలన నింతియే నష్టముకాక నింకొకటికూడ నున్నది. విదేశీయులు తోళ్లను జోళ్లుచేసి మన దేశమున కంపుచున్నారు. పది రూపాయల విలువగల తోళ్లతో నూఱు రూపాయలు వచ్చు జోళ్లను తయారుచేసి మన దేశమునకు పంపుచున్నారు. దానివలన విదేశీయుల కెంత లాభమో యోజింపుడు. మన దేశపు టార్థికదశ క్షీణించునని చెప్పుట కింతకన్న నిదర్శనము కావలయునా? కాబట్టి తోళ్లనుఎగుమతిసేయక పశువులను హింసించక భారతీయులు ఆర్థికదశను ఆరోగ్యమును వృద్ధికావించుకొనుట యుత్తమము.

పశువులవలన గలుగు లాభములనుగూర్చి యోచింపకయే గదా గోవులను పూజింపవలయునని సమస్త శాస్త్రములు ఘోషించుచున్నవి. పూర్వము గోరక్షణార్థము తమ [illegible] వోయుచుండిరి. అర్జు[illegible]రక్షణార్థమై ప్రతిజ్ఞాభంగ మొనర్చి [illegible] ధర్మ[illegible]గదిలోనికేగి. గో

197600
சென்னை-600 0..

వును విడిపించెను. కనుకనే హిందువులు ఎల్ల సమయముల గోవును స్మరించుచుందురు. బ్రాహ్మణులు చేయు సంధ్యావందనములో త్రికాలములందును "గోబ్రాహ్మణేభ్యః శుభం భవతు" అని స్మరించుచున్నారు. సంధ్యా వందన సమయములందుననేకాక ఎల్లప్పుడును గోవును స్మరించుచుందురు. ఏదైన పుస్తకమును పారాయణము చేసి ముగింపుసమయమున కూడ గోరక్షణార్థమై దేవుని ప్రార్థించుచుందురు. వ్యాసాంతమందుదాహరింపబడిన శ్లోకములో సమస్తలోకములును సుఖముగానుండును గాకయని ప్రార్థించి యందు తిరిగి గోవులు సుఖముగానుండుగాకయని ప్రత్యేకించి చెప్పి యున్నారు. ఇన్ని చెప్పిన పూర్వులేమి వెర్రి వారలా? అట్లు పూజింపఁబడవలసిన గోరాజమును నిర్దాక్షిణ్యముగ నెన్ని బాధలకు లోనుగా చేయుచున్నారు? ఎంత యుపయోగకారి కాకపోయిన మన ధీమంతులు నిమిషనిమిషమునకు గోవును స్మరింపవలయునని నుడివి యున్నారు. ఓ భారతీయసోదర సోదరీమణులారా! మీకు నధికముగ శుభములను గూర్చు గోవును మీ పెద్దలు అమృతవాక్కులతో నుపదేశించుమార్గము ననుసరించి పూజింపుచు వాని వృద్ధికై మీరు కష్టపడి యభ్యుదయము గాంచుడు.

"స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీంమహీశాః,
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం
లోకా స్సమస్తా స్సుఖినోభవంతు."

అహింస—(*Continued.*)

ఇతరజంతువుల హింసయటుండగా కొన్ని కుటుంబములలో తల్లి భార్య బిడ్డలు-తోబుట్టువులు మొదలగు నింటిలోనివారిలో నొకరి మాట వినుటవలన నింకొకరిని తిట్టుట కొట్టుట మొదలగు బాధలు పెట్టుచున్నారు. భార్య మాట వినికన్నతల్లిని సహా కొట్టువారు కొందఱు గలరు. ధనవంతులయినవారు కొందఱు చక్కఁగ భోజనపదార్థములను జాగ్రత్తపరుపక లోభముచే తాము బాగుగ దినక యింటిలోనున్న యందఱికిని యట్టి భోజనమునే పెట్టుచు వారలకు తగినధనమును నెల ఖర్చులకీయక శ్రమ పరుచుచున్నారు అందుచే వారు పయిగా ఋణములుచేసి బాధలుపడుచున్నారు 'హింస చేయ'మనియు చేయగూడదనియుఁ జెప్పుచున్న పండితులు తమ గృహములలో కుటుంబము వారి హింసలను ముందుగమాన్పి తదితరుల కుపదేశించుట చేయఁదగిన పనియైయున్నది.

ఈ పయి విమర్శమువలన నేజంతువులను సాధ్యమయినంతవరకు శ్రమపరుపకుండుటయే యహింసయని తేలుచున్నది. అయినను బాధకములైన జంతువులను అనఁగా క్రూరమృగములు విషజంతువులు వీనిని జంపుటలో పాపములేదు. అందునుండియేకదా కొన్ని మానములు జంతువధ చేయగూడదను రాజశాసనములున్న చోటులనుగూడ క్రూరమృగవధ కట్టి నిబంధనలేదు.

అయితే క్రిమికీటాది స్వల్పజంతువులను జంపుటవలన పాపము తక్కువయనియు, కుళ్లిన పదార్థములలో నుత్పన్నములయినవానిని జంపుటవలన మేలేకాని పాపములేదనియు ఎండిపోయినచెట్లు వంటచెఱకునకేకాని వేరుగ నుపయోగింపవు కావున మంచిస్థితిలోనున్న వృక్షముల నుపయోగార్థము నఱకుటలో పాపములేదనియు తెలియఁదగియున్నది.

(సశేషము.)



# అహింసాసిద్ధాంతము.

సి. యఫ్. ఆండ్రూస్‌గారు.

నేనొకనాడు ప్రాతస్సమయమున శాంతినికేతనమందు మహాత్మునిగూర్చి ఆలోచించుచుండఁగా నాకు ఆయనతో శాంతముగ కూర్చొని మాటలాడు భాగ్యముగలిగిన యొక సంభాషణము జ్ఞప్తికివచ్చెను. అప్పుడు మేమిద్దఱముమాత్రమే యుంటిమి. ఆయన మానవుల స్థూలదృష్టికి సామాన్యముగ గోచరించు విషయములగూర్చిగాక, సూక్ష్మములగు జీవిత ముఖ్యాంశములగూర్చి సంభాషించెను. నేనును ఆఫ్రికాలో మా పవిత్రమగు క్రైస్తవమతము పేరిట జరుగుచున్న ఘోరముల కొన్నింటిని గూర్చి మాటాడినటుల జ్ఞాపకము సత్యము జూచినయెడల అచటఁ జేయుపాపములు, విశ్వమానవప్రేమ, భ్రాతృత్వభావ పరిపూర్ణమగు క్రైస్తవమతమునకు విరుద్ధములైనవి.

అపుడు మహాత్ముఁడు నావైపు దిరిగి ముఖమున వ్యాకులముదోప నిట్లనెను. "ఇప్పటికిని మా హిందూమతము పేరిట నెన్నియో విషాదములు జరుగుచున్నవి. వానిని సంపూర్ణముగ తొలగించుటకై తపసుజేయుటకు నేను పునర్జన్మము నొందవలయునేమోయని తోచుచున్నది." ఇట్టి విషయములు మాటలతోఁ జెప్ప తరముగాదు. ఆయన ఆ విషయములఁగూర్చి మాటాడలేకపోయెను. ఆయన మౌనము వహించి అందులకు కష్టములమాత్ర మనుభవింపఁగలిగెను.

నేనును వానినిగూర్చి వివరించి చెప్పఁజాలను. అట్లు చేయుటకు నాకు హక్కులేదు కాని నేనీమాత్రము జెప్పఁగలను. మహాత్ముని మనస్సునకు కష్టమును గలుగఁజేసినది మతమను పవిత్ర నామము పేరట నిరపరాధులగు జంతుకోటిని నిష్కారణముగ వధపెట్టుటయేయని నేను జెప్పఁగలను. వీరల బాధచూడ ఆయనకు క్రిందమంటబెట్టినటులుండునని ఆయన నాతో చెప్పెను.

ఈ చిన్న వ్యాసములో నేను యీ విషయమునందలి ఒక యంశమునుగూర్చి మాత్రము దెల్పెదను. ఆ యంశమునకు మా మతస్థులే తమాషాకు ఆట్లాడుటకు జీవకోటిని జంపి యుపచారముగావించి పాపులైరి. నేను అట్టి యాట యెప్పుడును ఆడకపోయినను వెనుకటి సంగతులు తలచుకొన్నయెడల ఇండియాకు వచ్చునంతవరకును అట్టి హత్యలన్న నేవగింపుండలేదనిమాత్రము నాకుఁ దెలియును. అపుడు దానిని సామాన్యవిషయముగ దలంచితిని. పాశ్చాత్య దేశములోఁ గూడ నిట్టి పనులఁ జేయుట యమానుషమని భావించినవారు ఇదివరకే చాలమంది గలరు. ఐతే నేను వారినెవ్వరిని జూడలేదు. ఈ విషయమున ప్రేమ భావమున్నటుల నా కెక్కడను హృద్గోచరముగాలేదు.

కాని భారతదేశములోమాత్రము ఈ ప్రేమ భావమున్నటుల శీఘ్రముగనే హృద్గోచరమాయెను. అహింసాసిద్ధాంతము మూలమంత్రమని విస్తారముగ దెలియుకొలదిని భగవంతుని విశ్వమానవప్రేమ సంతోషముల పరిపూర్ణముఁజేయు నిరపరాధజీవకోటి సంతోషమునకు భగ్నముగలుగునటుల వారిని ఆట్లాటకు హింసించుట చెప్పరానంత నీచమనియు అసహ్యమనియు పిరికిపందతనమనియు నాకుఁ దోచుచున్నది.

నా భావములందిట్టి పరివర్తనము గలుగు సమయముననే నేను సెయింటు హ్యూబర్టు కథను చదువుట తటస్థించెను. అందువలన నా కెక్కువలాభము గలిగెను. హ్యూబర్టు

197600



ఒక రాజ... ... క్రిస్టమసు పండుగరోజున వేటాడుటకు వెళ్లెను. ఒక దుప్పిని జంపబోవుతరి క్రాసుపైన క్రీస్తుసందర్శనము గాన్పించెను.

అపుడు యేసుప్రభువు యిట్లని స్వాంతముగ ననెను:—

"హ్యూబర్టూ, ఏమిచేసితి నేను, నీవిటుల నా ప్రి। యాత్మకంబగు దుప్పిలో నన్ను జంప? । దేనిజంపిన నన్నె జంపుదురనియెడి । సత్యమును మానవులకు గోచరము జేయ। నింక నే నేమిఁజేయుదు నెన్నిసార్లు। చచ్చెదును నీ వెయోచన జేయుమయ్య"।

అప్పుడా ఘోరవిపినమం దప్పు। టప్పటికి హృదయ పరివర్తనంబు కలిగెనన। క్రీస్తుహ్యూబర్టు హృదయమం దుద్భవించె। ఆతడును చేతిఖడ్గంబు పారవేసి। గుఱ్ఱము యథేచ్ఛగ తిరుగ వదలివేసి। ఏమి ఆశ్చర్యమిది, "దైవమా! హంతకుని। నన్ను నీలోని లీనముజేసికొమ్ము" అనుచు ప్రార్థించె ప్రేమా ప్రపూర్ణుడగుచు॥

భువిని స్వర్గాన, క్రిందను, పైనచుట్టు। నెటులఁజూచిన భగవదంశంబునొంద। ప్రేమమార్గంబుదప్ప వేరొకటిలేదు। సచ్చిదానందు నిర్మలానంద మొంద। ప్రేమ హంతకులందఱు నట్టి ఘోర। కృత్యమును జేసితిమను వి, చార। మొంది భవ్యులరుగండుమీర లనన్యప్రేమ॥

పిదప సంవత్సరములలో నేనీ క్రిస్టమసు కథ యందలి సత్యమును సౌందర్యమునుగూర్చి భావింపఁ జొచ్చితిని. కాని యీ సత్యమును నాకు హృద్గతము జేసినది మహాత్ముఁడే. ఈ సత్యార్థస్ఫురణమైన పిదప, ఆట్లాటకు నోరులేని పక్షుల కాళ్లో రెక్కలో విరుగగొట్టుటగాని, హింసించి చంపుటగాని, పిరికి అడవిజంతువుల చంపుటగాని భయపెట్టుటగాని ఘాతుకమని నాకు భయము గలుగుచున్నది. ఇప్పటికిని అహింసాసిద్ధాంతము పూర్తిగా నాలో వ్యాపించినదని చెప్పఁజాలను. దుష్టజంతువులగు త్రాచుబామును, పెద్దపులిని జంపుట న్యాయమేమో చెప్పఁజాలను. మహాత్ముఁడు చంపరాదనియే యనును. కాని నాకు దెలిసిన దేమనగా మతము పేరిటగాని, ఆట్లాటకుగాని, నిరపాయకరములగు జంతువుల హింసించి చంపుట, దివ్యప్రేమనే హింసించుటయగును.

అహింసావ్యాపకమునకై చేయవలసినపని చాలగలదని నాకు దోచుచున్నది. ప్రస్తుతోద్యమము భారతీయజీవితమును విశుద్ధిజేయుటలో నెన్నియో పాపములు కొట్టివేయవలసినవి గలవు. ఇపుడు ఆయుధశాసనము, సంస్కరించుటవలన భారతదేశములో చాలభాగములందు ఆట్లాటకు అడవిజంతువులను కాల్చి చంపుట సంభవింపవచ్చును. ఏమియును జ్ఞానములేనివారికి యిట్టిభావము లుదయింపవచ్చును. మనుష్యునిజూచిన పక్షులకు భీతినిఁ గలుగజేయుటవలన భారతదేశమునకు చాల నష్టమని చెప్పవచ్చును. ఇండియాలో చాల భాగములందు మోటుజాతులవారు మూఢులగుటచేతను భయమువల్లను, గ్రామదేవతకు జంతువులను బలియిచ్చుచుందురు. ఇప్పుడు ప్రజాప్రబోధముగలిగిన యీ తరుణమునను, నిమ్నజాతులకు సేవఁజేయు సమయమునను, వారల మూఢత్వమును అజ్ఞానమును పోఁగొట్టి ప్రేమ మతమును బోధించుట సాధ్యము గావలయును.

భారతదేశమందు మనము, మనచేతనైనంతవరకు అజాగ్రత్తవలనగాని, ప్రేమలేకగాని, తెలియకగాని, భయమువలనగాని భగవంతుని సృష్టిలో నేజంతువులకుగాని యెట్టి అపాయమును జేయఁగూడదనియు, హింసింపఁగూడదనియు నిశ్చయించుకొని అహింసాభావము నాచరణలోఁ బెట్టవలయును. ఈ విషయమున మన మందఱము నేకీభవింపవచ్చును—యంగ్ ఇండియా.

PRINTED BY GEORGE KENNETH AT THE DIOCESAN PRESS, POST BOX 455, MADRAS.—A 2020.